# అబ్రాహం నుంచి మోషే వరకు

అబ్రాహాంకు మోషేకు మధ్య వున్న ఆరువందల సంవత్సరాల కాలవ్యవధిలో బబులోను కేంద్రంగా అమ్మోరీయులు మెసపటోమియా ప్రాంతాన్ని పరిపాలించారు. మారి బబులోను పట్టణాలు బలమైన పట్టణాలుగా రూపొందాయి. ఈ పట్టణాల్లో సుందరమైన గుళ్ళు భవంతులు వుండేవి. బబులోను అధిపతి అయిన హమ్మురాబి (క్రీ.పూ.1792-1750) ప్రముఖ శిక్షా స్మృతికి దగ్గరి పోలికలు ఉన్నాయి. ఉదా: కంటికి కన్ను పంటికి పన్ను (నిర్గమ 21:23-25) అనే కట్టడ హమ్మూరాబి శిక్షాస్మృతిలోని ఆజ్ఞలకు చాలా దగ్గరిగా వుంటుంది. ఉత్తరం నుంచి వచ్చిన హిత్తీయులు బబులోనువారిని ఓడించిన తర్వాత ప్రాచీన పశ్చిమాసియాలో చాలా భాగంలో కల్లోల పరిస్థితుల తలెత్తాయి. దాదాపుగా ఈ కాలంలోనే దాదాపులో మధ్య యుగం ఆరంభమైంది (సుమారు క్రీ.పూ.2181). సుమారు క్రీ.పూ.1800లలో హిక్సోస్ ప్రజలు మధ్యయుగానికి ముగింపు పలికారు. హిక్సోస్ ప్రజలు బహుశా మధ్యధరా సముద్రానికి ఉత్తరాన వున్న వాయవ్య మెసపటోమియా ప్రాంతానికి చెందిన వారు కావచ్చు. కనానీయులు పూజించిన దేవతలనే బహుశా వీరు కూడ పూజించి వుండవచ్చు. దాదాపు రెండు వందల సంవత్సరాల పాటు వీరు ఈజిప్టును పరిపాలించారు.అనంతరం. సుమారు క్రీ.పూ.1600లలో నవీన రాజ్యాన్ని ప్రారంభించిన అధిపతులు వీరిని తరమికొట్టారు. నవీన రాజ్యం మొదలైన కాలం లోనే యాకోబు సంతానం ఆహారం కోసం ఈజిప్టులో ర్పవేశించారు. ఆ కాలంలో కవానులో కరవవు సంభవించింది (ఆది 41:56-42:2:46:1-4). వారు చాలా కాలం ఈజిప్టులో నివసించారు. తుదకు వీరు (హెబ్రీయులు) ఈజిప్టులో బానిసలుగా మారారు. (నిర్గమ 1:8-14). ఈజిప్టు నేలిన ఫరో హెబ్రీయుల సంఖ్యను తగ్గించి వేయాలన్న ఉద్దేశంతో హెబ్రీయుల మగపిల్లలను వధించమని ఆజ్ఞ యిచ్చిన కాలంలో (నిర్గమ 1:1-22) హెబ్రీయుల యింట మోషే జన్మించాడు.

మోషే తల్లి అతని అక్క ఈ విపత్తు నుంచి మోషేను కాపాడారు. చివరకు మోషేను ఫరో రాజు కుమార్తె పెంచుకుంది. ఈ విధంగా మోషే ఈజిప్టు రాజకుటుంబంలో పెరిగాడు (నిర్గమ 2:1-10). యౌవనస్థుడైన మోషే ఈజిప్టు దేశస్థుణ్ణి చంపి ఈజిప్టు నుంచి పారిపోయాడు (నిర్గమ 2:11-15). అయితే, అతను కొంతకాలానికి ఈజిప్టుకు తిరిగి వచ్చాడు. యౌవనస్తుడైన మోషే ఈజిప్టు దేశస్థుణ్ణి చంపి ఈజిప్టు నుంచి పారిపోయాడు. (నిర్గమ 2:11-15). అయితే, అతను కొంతకాలానికి ఈజిప్టుకు తిరిగి వచ్చాడు. (నిర్గమ 4:18-20). బహుశా యిది ఈజిప్టును రెండవర రామసేను అనే రాజు (క్రీ.పూ. 1279-1212) పరిపాలించిన కాలం

కావచ్చు.తుదకు, దేవుని సహాయంతో మోషే హెబ్రీయులను ఈజిప్టునుంచి వెలుపలికి అంటే దేవుడు అబ్రాహాంకు అతని సంతానానికి వాగ్ధానం చేసిన కనాను దేశానికి నడిపించాడు.